


శుక్రవారం 7-11-2025 | పేజీలు :5

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రూరల్ ఇన్చార్జ్ దినేష్ కులాచారి



**ఇందల్వాయి, నవంబర్ 06,( ప్రజా జ్యోతి న్యూస్ ):** మండల కేంద్రంలోని లోలం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ జలంధర్, సిఐ నరేష్ వాళ్ళ అమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను బిజెపి రూరల్ ఇంచార్జ్ దినేష్ కులచారి గురువారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న,తన్నీరు వాసు,కర్కా గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కోట్లలో ఆదాయం..

5 లో

# వసతులు శూన్యం

**నింబాచల క్షేత్రం కోట్లలో ఆదాయం.కాని ఏండ్లు గడుస్తున్న సౌకర్యాలు శూన్యం. ప్రతి యేటా కార్తీక మాసంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనాయితీగా వస్తోంది. ఇట్టి ఉత్సవాలకు వివిధ ప్రాంతాలలో నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. వచ్చే భక్తులకు సరి పడ కనీస సౌకర్యాలు లేవు. లక్షలాది మంది భక్తులు ఒకటికి, రెంటికి వెళ్ళాలి అన్న చెట్లు, పుట్ట చాటుకు పోవాల్సిందే.మహిళలకు స్నానాల గదులు లేవు, బట్టలు మార్చుకునేందుకు అవకాశం లేదు.దాంతో క్షేత్రానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా దర్శనం కొరకు క్యూ లైన్ లో గంటల తరబడి నిలుచొవలసి ఉంటుంది.**

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 6**

నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లో గంటల తరబడి క్యూ లో ఉన్న భక్తులు ఒకటి, రెండు వస్తే ఒత్తుకు చావాల్సిందే. క్యూ లైన్ లో నుండి బయటకు రాలేని పరిస్థితి. క్యూ లైన్ లో ఉన్న భక్తులు వాష్ రూం సౌకర్యాలు కల్పించకుండా దేవుడు దర్శనం దేవుడు ఎరుగు, వాష్ రూంలు లేక ఒకటి కి ఆపుకుని ఆడోల్లు అనారోగ్యం పాలవుతున్నారు. యేటా కోట్లలో ఆదాయం ఉన్నా సౌకర్యాలు కల్పించడం లో అర్చకులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

**పేరుకే ఎండోమెంట్**

లింబాద్రి గుట్ట ఉత్సవాల నిర్వహణ కేవలం అర్చకుల ఆధ్వర్యంలో నే నడుస్తుంది. ఎండోమెంట్ అధికారులు ఉన్నట్టు చెప్పుకుంటున్నా వారు నామమాత్రం ఉన్నారు. ఆదాయం, వ్యయం, ఆడిటింగ్ అన్ని కూడ అర్చకుల కనుసన్నల్లోనే నడుస్తున్నాయానే వాదనలు ఉన్నాయి. ఎండోమెంట్ అధికారులు కూడ అర్చకులు చెప్పినట్టు డూ డూ బసవన్న ల వ్యవహారిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

# టి జి పి ఎస్ సి ఎగ్జామినేషన్ కు 163 సెక్షన్ అమలు సిపి

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 6 (ప్రజా జ్యోతి)**

టీజీ పిఎస్ సి ఎగ్జామినేషన్స్ డిపార్ట్మెంట్ టెస్ట్ నవంబర్ -2025 సందర్బంగా అండర్ 163 సెక్షన్ బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేస్తామని పోలీస్ కమిషనర్ వెల్లడి. టీజీ పిఎస్ సి ఎగ్జామినేషన్స్ డిపార్ట్మెంట్ టెస్ట్ నవంబర్ -2025 కోసం జిల్లా లోని నిజామాబాదు పరిధి లోని పరీక్ష కేంద్రాల వద్ద తేది:08-11-2025 రోజునుండి తేదీ: 14-11-2025 వరకు ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు టి జి పి ఎస్ సి ఎగ్జామినేషన్స్ డిపార్ట్మెంట్ టెస్ట్ నవంబర్ -2025 కలదు. నిజామాబాదు నగరంలోని ఏవీ ఎంటర్ ప్రైజ్స్ అర్సపల్లి బైపాస్ సెంటర్ పరీక్షా కేంద్రా%శీ% వద్ద ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తుగా గురువారం నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిషేధిత ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కావున నిజామాబాద్ సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ముందస్తు గా నిరోధించాలనే ఉద్దేశ్యంతో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అండర్ 163 సెక్షన్ బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది అని పత్రిక ప్రకటనలో తెలియజేసారు.

**అండర్ 163 సెక్షన్ బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం**


ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద గుమి కూడరాదు. నిషేదిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దు. ాపరీక్షా కేంద్రాం పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్ లను లౌడ్ స్పీకర్ల లను తేది:08-11-2025 నుండి తేదీ:14-11-2025 వరకు ప్రతిరోజు ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలి. అని ఆదేశాలు జారీచేసిన పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య.



# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు రెండు కోట్ల 28 లక్షలు వెంటనే చెల్లించాలి

- ఎమ్మెల్యే స్పందించాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్

**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 6. (ప్రజాజ్యోతి):** సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం ఈనెల 7వ తేదీ హెచ్ఎం లతో జాయింట్ మీటింగ్ కు డీఈఓ అంగీకారం ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ



బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఇప్పటివరకు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని ప్రకటనలో కోరారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ సరస్వతి ప్రమీల పరశురాములు దుర్గయ్య సత్తయ్య వాణి స్వప్న రెడ్డి రజిత షబ్బీర్ జావీద్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించిన ఎస్.ఐ ఆంజనేయులు

**గాంధారి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):** ప్రస్తుతం వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాంధారి పోలీసు విభాగం ముందడుగు వేసింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గాంధారి వాకింగ్ ట్రాక్ వద్ద వ్యాయామం చేస్తున్నవారికి, ఆటలు ఆడుకుంటున్న యువతకు ఎస్.ఐ ఆంజనేయులు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు.తదుపరి కేటీఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు ఎలాంటి పద్ధతుల్లో జరుగుతాయో, వాటి నుండి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం తాతల సంఘం వద్ద వృద్ధులకు కూడా ఫోన్ కాల్ మోసాలు, బ్యాంకు ఓ టి పి మోసాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ .. "ప్రతి ఒక్కరూ అపరిచిత



లింకులు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత వివరాలు ఎవరికీ పంచుకోవద్దు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్‌ఫ్రీ ఫిర్యాదు చేయాలి" అని సూచించారు.పోలీసు అధికారులు ప్రజలతో కలిసి నడుస్తూ, సైబర్ భద్రతపై చైతన్య కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# అజ్ఞానాన్ని తొలగించే దిశగా ఉపాధ్యాయుల పనితీరు.

- ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను మాణిక్యాలుగా మార్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది
- విద్యార్థుల భవిష్యత్తును మార్చేదిగా ఉపాధ్యాయుల పనితీరు ఉండాలి

**భిక్కనూరు నవంబర్ 6( ప్రజాజ్యోతి) :** భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థినీ,విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ... గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని కానీ, ఎక్కడో చిన్న చూపు ధోరణి కనబడుతున్నప్పటికీ, విద్యలో వెనుకబడిన విద్యార్థులను ముందుకు తీసుకెళ్లే దిశగా ఉపాధ్యాయుల విద్యా బోధన ఉండాలి అన్నారు. అవసరాలు ఎవరైనా తీరుస్తారు కానీ విద్యార్థిలోని నిరక్షరాస్యతా అనే అంధకారాన్ని ఉపాధ్యాయులు మాత్రమే చేరపగలరు అన్నారు. అదేవిధంగా సమాజం అభివృద్ధి చెందాలన్నా, మార్పు రావాలన్నా, అవినీతి అంతం కావాలన్నా విద్యనే మూలాధారం అన్నాడు. ముఖ్యంగా భిక్కనూరు మండల విద్యాధికారి రాజగంగారెడ్డి పర్యవేక్షణలో, ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణ స్థాయి పెరగడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య గణనీయంగా



పెరిగింది, దీంతో పాటు అన్ని విషయాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ముందు ఉండడం దీనికి నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలల పనితీరు ను ప్రైవేటు పాఠశాలలు తట్టుకోలేకపోతున్నాయి. ఇటీవల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇస్రోకి ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాధికారి అయినటువంటి రాజు, మండల విద్యాధికారిని మరియు ప్రభుత్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. ఇంతటితో ఆగకుండా ప్రభుత్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వినూత్న పద్ధతిలో విద్యాబోధనను చేపట్టి విద్యార్థులను మట్టిలోని మాణిక్యాలుగా తీర్చిదిద్దాలి అని" ప్రజాజ్యోతి" పత్రిక ద్వారా గోత్రాల శివశంకర్ కోరడం జరిగింది.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఆదర్శ హై స్కూల్ విద్యార్థి సంతోష్ ఎంపిక

**గాంధారి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):** గాంధారి మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థి సంతోష్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు కాంబైన్డ్ నిజామాబాద్ జిల్లా తరఫున ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంతోష్ కృషి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి ఫలితంగా ఈ స్థాయికి ఎదిగాడని పేర్కొన్నారు.సంతోష్ ప్రదర్శన పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రదర్శన చేసి పేరు ప్రఖ్యాతులు సాధించాలని కోరుకున్నారు.పాఠశాల సిబ్బంది, సహ విద్యార్థులు సంతోష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# వందేమాతరం 150వ వార్షికోత్సవం

అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 6. (ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గానం %-% నవంబర్ 7 శుక్రవారం ఉదయం 10 గంటలకు భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించిందని ఈ కార్యక్రమాన్ని ఐడిఓసి లో ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భాన్ని రాష్ట్రవ్యాప్తంగా సముచితంగా స్మరించుకోవడానికి, నవంబర్ 7, 2025 ఉదయం 10:00 గంటలకు అన్ని కలెక్టరేట్ లో, ప్రభుత్వ కార్యాలయాలో అన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ, ప్రైవేట్ లలో సామూహిక గానం ఆలపించాలని , ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ అదనపు కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమం ద్వారా భారత జాతీయ గీతానికి గౌరవప్రదమైన నివాళి అర్పించడం, దేశభక్తి భావనను బలపరచడం లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొందన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదిగా కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి నవంబర్ 6:** బీబీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదిగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల




పంపిణీ అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో గంగాసాగర్ మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ఎంపీ ఓ అబ్బ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ రమేష్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్, బీబీపేట పట్టణ అధ్యక్షులు సూరు సురేష్, సీనియర్ నాయకులు ఆముదాల నరేందర్, బట్టుపల్లి రంజిత్ గౌడ్, పోసు శివ, ఉప్పు నారాయణ మరియు మండల బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతానగరిల్లో డోల సేవ పరవశించిన భక్తజనం

**భీంగల్ నవంబర్ 4 ప్రజాజ్యోతి:** అలర చంచలమైన ఆత్మలందుండ నీ యలవాటు చేసె నీవుయ్యాల పలుమార్లు ఉచ్వాస పవనమంధుండ నీ భావంబు దెలిపె నీ వుయ్యాల... ఉయ్యాల అంటూ భక్తి సంకీర్తనలతో ఆలయ ధర్మకర్తలు ఆ దేవదేవుని డోలసేవని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్టపై కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు మంగళవారం సీతానగరిపై ఆలయ పండితులు డోల సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మధుర ఘట్టాన్ని తిలకించిన భక్తజనం ఆనంద పరవశంతో మునిగి తేలారు. స్వామివారి ఆలయానికి పశ్చిమ వైపున ఉన్న జోడు లింగమునకు వెళ్లే దారిలో ఉన్న సీతానగరంలో గల నాలుగు స్తంభాల రాతి మండపంలో డోల సేవ కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఉత్సవమూర్తులను పల్లకిలో వేద మంత్రోచ్చారణల నడుమ భాజా భజంత్రీలు మేళతాళాలతో సీతానగరంలోని మండపానికి తీసుకువచ్చి డోల సేవను కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ పారవశంలో మునిగిపోయారు. తిరుగు ప్రయాణంలో జోడులింగంలకు ఎదురుగా నిలిపి శ్రీ లక్ష్మీనరసింహుని నుంచి జోడు లింగముల దర్శనం చేసుకున్నారు. హరి హరులను ఒకే చోట దర్శించుకోవడం వల్ల పాప పరిహారం పొందుతారని భక్తుల నమ్మకం.

**నేడు రథోత్సవం ( జాతర )**

ఉత్సవ దినములలో వర్ణనాతీతమైన రథోత్సవం నేడు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయం అత్యంత ప్రసిద్ధి చెందినది. ప్రతి యేటా కార్తీక మాసంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా



నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాల్లో నిర్వహించే జాతర కు జిల్లా నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు తరలి వస్తారు. నేడు జరిగే రథోత్సవానికి సుమారు లక్ష మంది హాజరు అయ్యే అవకాశం ఉంది. ఆలయ అర్చకులు జాతర కొరకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఆధార్ సెంటర్ ఏర్పాటు కు మోక్షం ఎప్పుడు..?

**రామారెడ్డి నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలో ఉన్న రెండు ఆధార్ సెంటర్లు గత కొద్ది రోజుల క్రితం ఒక ఆధార్ సెంటర్ కు సంబంధించిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం వలన ఆధార్ సర్వీస్ లు నిలిపియబడ్డాయి. అదేవిధంగా మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పరిధిలో ఉన్న మరో ఆధార్ సెంటర్ టెక్నికల్ ఇష్యూ వలన చాలా రోజుల నుండి నెలల తరబడి అందుబాటులో లేనందున ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అని చుట్టుపక్కల గ్రామాల సమస్యల దృశ్య స్థానిక కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు 23 ఆగస్టు నెలలో వారి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే కాంగ్రెస్ కార్యకర్తలు తాసిల్దార్ ను కలిసి సమస్యను విన్నవించగా తాసిల్దార్ ఉమలత ఆధార్ అథారిటీ సెంటర్కు చరవని ద్వారా తెలుసుకోవడం జరిగిందని ఒక వారం రోజుల గడువులు ఆధార్ సెంటర్ ని యధావిధిగా పనిచేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అయినా కూడా ఈ విషయం గడిచి రెండు నెలల పైబడిన కూడా ఇప్పటివరకు ఆధార్ సెంటర్ కు మోక్షం కలగడం ఇకనైనా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మండల ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే ఆధార్ కేంద్రాలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

# పంట నష్టంపై ఆవేదనలో గాంధారి రైతులు

**మొలకలు రావడంతో పెట్టుబడి కూడా దక్కదేమోనని భయం**

**గాంధారి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** గాంధారి మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు రైతులకు తీవ్ర ఆర్థిక దెబ్బతీశాయి. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట తడిసిపోవడంతో కంకుల్లోనే మొలకలు రావడం ప్రారంభమైంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాదేమోనన్న ఆందోళన రైతుల్లో పెరిగిపోతోంది.రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ం “ఎన్నో కష్టాలు పడి పండించిన పంట వర్షానికి నాశనమైపోయింది. మొలకెత్తిన మొక్కజొన్నను వ్యాపారులు కొనడానికి ముందుకు రావడం లేదు. ఇలా అయితే మా పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది” అని వాపోతున్నారు.ప్రభుత్వం తక్షణమే పరిస్థితిని సమీక్షించి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని



రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మొలకెత్తిన మొక్కజొన్నను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేస్తే కొంత ఉపశమనం లభిస్తుందని వారు భావిస్తున్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**రామారెడ్డి నవంబర్ 6 (ప్రజాజ్యోతి) :** రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం గ్రామ రైతు వేదికలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి



చెక్కులు (07) గురువారం లబ్ధిదారులకు అందించడం జరిగిందని స్థానిక తహసిల్దార్ ఉమలత, ఆర్ ఐ రవికాంత్, ఆ గ్రామ జిపిఏ, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం పేరుతో నేమ్ బోర్డు ఏర్పాటు

**నాగిరెండ్డిపేట నవంబర్ 6(ప్రజాజ్యోతి):** మండలంలోని కన్నా రెడ్డి గ్రామ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఊరు పేరును సూచించే బోర్డును గ్రామ గేటు వద్ద ఏర్పాటు




చేసారు.ఈ బోర్డును గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ ప్రారంభించారు. జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టిన పనులలో గతంలో రోడ్డుపై ఉన్న నేమ్ బోర్డు తొలగించారు.దీంతో గేటు వద్ద తమ ఊరు పేరును సూచించే బోడు లేకపోవడం వల్ల బస్సులో వెళ్లే ప్రయాణికులకు రహదారిపై వెళ్లే టప్పుడు చాలా ఇబ్బంది ఏర్పడిందని గ్రామ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఊరు పేరును సూచించే బోర్డును ఏర్పాటు చేయడం వల్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. దచాలా సంతోషంగా ఉందని,మహిళా సంఘ సభ్యులను,వీరిని ప్రోత్సహించిన సిసి దత్తుని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సురేష్ , సిసి దత్తు గ్రామ సంఘ అధ్యక్షురాలు సులోచన, కార్యదర్శి ఏసవ్వ విఓఏ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఇరువైపులా ధాన్యం .. ఇరుకైన మార్గం

**నాగిరెడ్డిపేట నవంబర్6(ప్రజాజ్యోతి):** రైతులు పండించిన ధాన్యం ఆరబెట్టుకోవడానికి కల్లాలు లేకపోవడంతో సమీపంలో బోధన్-హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు ధాన్యంను ఆరబెడుతున్నారు.కాగా వర్షాలు పడుతుండడం,ధాన్యం కుప్పలు తడిసి పోవడం ఎండిన ధాన్యంలో తేమశాతం రాకపోవడంతో రైతులు రొడ్డిపైనే ధాన్యం ఆరబెడుతున్నారు. నాగిరెడ్డిపేట్ మండంలలో జప్తి జానకంపల్లి నుంచి ధర్మారెడ్డి శివారు వరకు రైతులు ధాన్యాన్ని రోడ్డుకు ఇరువైపులా ఆరబెట్టి కుప్పలుగా ఏర్పాటు చేసారు. దింతో వాహనదారులు దారికి ఇరువైపులా ధాన్యంతో ఉండటంతో ఇరుకుగా ఉన్న కొద్దిపాటి మార్గం మధ్య నుంచే వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారు.ధాన్యం కుప్పలపై నడిరోడ్డులో రాళ్లను ఉంచడంతో ఎదురుగా వచ్చే వాహనాదారులకు ఇబ్బంది ఏర్పడుతుందని తద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఈగల దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి.



**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్ ) నవంబర్. 6:** ఇందల్వాయి డిచ్పల్లి మండల కేంద్రాల్లో వ్యాధులపై అవగాహన కలిగించిన జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆశా కార్యకర్తల నెల వారి సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల కీటక జనిత వ్యాదుల గురించి మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, జ్వరమునకు సంబంధించి రక్త పరీక్షలు కూడా చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులలో ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని,దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా డెంగ్యూ,చికున్ గున్యా,ఫైలేరియా, మెదడు వాపు లాంటి వ్యాధులు అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని,100 ఇండ్ల చుట్టూ గల పరిసర ప్రాంతాలలో డెమో పాస్ స్ప్రే చేయాలని,. ఇంటింటికి జ్వరం సర్వే ఆశా కార్యకర్తలచే నిర్వహించలని, ప్రతి శు క్రవారం నిర్వహించే ఇంటింటి కార్యక్రమం యొక్క ముందస్తు ప్రణాళికలను సిద్ధంగా ఉంచుకోవాలని, లార్వా నివారణ కొరకు వాడే టెమోఫాస్ ను అందుబాటులో ఉంచుకోవాలని, డెంగ్యూ కేసు వచ్చిన గ్రామంలో నాలుగు వారాలపాటు ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, ఆహారం ఆరోగ్యం వాష్ చేతులు కడుక్కునే పద్ధతి ల గురించి వివరించడం జరిగింది. మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం ఉంటుందని అన్ని విటమిన్లు కలిగిన తాజా ఆకుకూరలు కూరగాయలు చిక్కుడు జాతుల గింజలు మొలకెత్తిన విత్తనాలు నారింజ, నిమ్మ విటమిన్ సీ కలిగిన పదార్థాలు, విటమిన్ డి కొరకు ఉదయం సాయంత్రం వేళ సూర్యరశ్మీ తగిలేలా వ్యాయామం చేయాలని, కాల్షియం అధిక మోతాదులో గల పాలు గుడ్లు తీసుకోవాలని, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు అయితే మునగ ఆకు,బెల్లం పట్టీలు,తాజా ఆకుకూరలు, క్యారెట్లు, బీట్రూట్ లు అధికంగా తీసుకోవాలని తెలిపారు. మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవము అయ్యేలా అందరిని ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవానికి ప్రోత్సహించాలని సాధారణ ప్రసవము, శస్త్ర చికిత్స మధ్య తేడాలను తెలపాలని వివరించారు. సాధారణ ప్రసవం వలన కలిగే లాభాలు శస్త్రచికిత్స వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మరుగుదొడ్డి వాడిన తర్వాత ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని చేతులు కడుక్కునే పద్ధతులు ఆరు రకాల పద్ధతులు వాడాలని తెలిపారు. చేతులు శుభ్రంగా కడుక్కోనట్లయితే చేతుల ద్వారా నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించి మనం తీసుకున్న ఆహారము నులిపురుగులు తినడం వల్ల పోషకాహారం లోపం మరియు రక్తహీనత వస్తుందని వివరించారు. దంపుడు బియ్యం తీసుకోవడం ద్వారా విటమిన్ బి కాంప్లెక్స్ అధికంగా లభిస్తుందని పాలిష్ బియ్యం వాడరాదని తెలిపారు. సూర్యోదయానికంటే ముందే నిద్రలేచి సాధారణ వ్యాయామం నడక మంచి అలవాట్లు నేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చేయాలనీ సూచించారు. మానసిక శారీరక ఆరోగ్యం కొరకు ఖచ్చితంగా శారీరక శ్రమ చేయాలని తెలిపారు. సాధారణ ప్రసవం కొరకు తగిన యోగ చేయాలని గర్భిణీ స్త్రీ లచే చేయించారు. గర్భిణీ స్త్రీ లు పౌష్టికాహారం తీసుకోవాలి. తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవాలి. ఐరన్ ఫోలికాసిడ్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఖచ్చితంగా గర్భిణీ స్త్రీ లచే ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు తినిపించాలని తెలిపారు. ప్రతి సోమవారం, మంగళవారం అమ్మఒడి ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డా %శ్రీశ్రీ% షారోన్ షైని క్రిస్టినా, జిల్లా ఆరోగ్య భోధకులు స్వామి సులోచన,మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ , ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, దేవపాలం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు

# ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న ఆయిల్ ఫామ్ పంటవైపు రైతులు మొగ్గు చూపాలి





**ఆరుతడి పంటలైన మొక్కజొన్న జొన్న రైతులు సాగు చేసుకోవాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్**

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 6 (ప్రజా జ్యోతి):** జామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం కొండూరు గ్రామంలో రైతులతో మాట్లాడుతూ.. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమ కన్నా తక్కువగా వచ్చేవరకు వడ్లను ఆరబెట్టుకొని పొలుశాతం తక్కువ ఉండడానికి చెన్ని పట్టి వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని వడ్లు తడవకుండా కప్పుకోవాలని తెలిపారు. సిరికొండ మండలంలో అధికంగా వరి పంట సాగు చేయడం జరుగుతుంది. వరి పంట కు బదులుగా ప్రత్యామ్నాయంగా ఆరతడి పంటలైన మొక్కజొన్న, జొన్న పంటలకు గాని ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు.



# ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన జిల్లా అధ్యక్షులు కులా చారి దినేష్.

**భారీ వర్షాలతో తెగిన ఆర్ అండ్ బి రోడ్డుకు మరమ్మతులు చేసిన మండల నాయకులు**

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ),06:** ఇందల్వవాయి నుండి ధర్పల్లి వెళ్లే రోడ్డు మార్గంలో భారీ వర్షాల నేపథ్యంలో ఆగస్టు 27 వ తారీఖున బిటి రోడ్డు తెగిన విషయం తెలిసిందే.బుధవారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ కుమార్,మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ ఆధ్వర్యంలో మోరం వేసి జెసిబి లతో చదును చేశారు.తెగిన రోడ్డుతో ప్రయాణిక ప్రజలకు రాకపోకలకు తీవ్ర ముప్పు ఉండడంతో తమ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మత్తులు చేశామని అన్నారు.చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినందున ఓకే ఇంటిలో ముగ్గురు అక్క చెల్లెలు చనిపోవడం చాలా బాధాకరమన్నారు.అలాంటి సంఘటనలు జరగకుండా తమ పార్టీ ద్వారా ఈ తెగిన రోడ్డుకు మరమాత్తులు చేయడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ తెలిపారు.ప్రస్తుత ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ఇదే రోడ్డు మార్గం నుండి దాదాపు 20, సార్లు ప్రయాణం చేశారని కానీ ఇప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోపక్క జిల్లా కలెక్టర్ సైతం మూడు నాలుగు సార్లు ఇదే రోడ్డు మార్గంలో ధర్పల్లి ప్రాంతానికి వెళ్లినట్లు తెలిపారు. వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్కు ఆర్ అండ్ బి వాళ్లతో ఫోన్లో మాట్లాడారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాజీ మండల అధ్యక్షులు నాయుడు రాజన్న శ్రావణ్ జగత్ సింగ్ మండే అశోక్. పాడి తండా అశోక్. పార్టీ తండా మైపాల్ నాయక్. రాజుతదితరులు పాల్గొన్నారు


# రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిరికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 6 (ప్రజా జ్యోతి):** నిజామాబాద్ రూరల్ సిరికొండ ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రగ్బీ అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పిడి అబ్బయ్య గురువారం తెలిపారు. నవంబర్ 4న కామారెడ్డి లో జిల్లా స్థాయి రగ్బీ అండర్ 17 సెలక్షన్ లో సిరికొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరచిన జి మని చరణ్, స్పందన, లహరి, దీపిక ప్రణవి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 22 11 2025 మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొనున్నారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎదగాలని ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ గౌడ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ గౌడ్ పిడి అబ్బయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# మేధసంపత్తి హక్కులు,పేటెంట్లు,డిజైన్ ఫైలింగ్ పై ఆన్‌లైన్ వర్క్‌షాప్

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 6 (ప్రజాజ్యోతి) :** డిచ్పల్లి తెలంగాణ యూనివర్సిటీ, వృక్షశాస్త్ర విభాగం రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్, భారత ప్రభుత్వం, నాగపూర్ సంయుక్తంగా మేధసంపత్తి హక్కులు-పేటెంట్లు, డిజైన్ ఫైలింగ్ అనే అంశంపై గురువారం ఆన్‌లైన్ లో వర్క్‌షాప్ నిర్వహించినారు. ప్రారంభ సమావేశంలో డా. అహ్మద్ అబ్దుల్ హలీం ఖాన్, ప్రొ. ఎం. అరుణ, ప్రొ. బి. విద్యా వర్ధిని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి డా. భారత్ ఎన్. సూర్యవంశీ, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ %డ% డిజైన్స్, నాగపూర్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ మేధసంపత్తి అంటే మానవ మేధస్సు ద్వారా సృష్టించబడిన ఆస్తి అని, దానిని స్పర్శనీయ అస్పర్శనీయ ఆస్తులుగా విభజించారన్నారు. అస్పర్శనీయ ఆస్తుల్లో పరిశ్రమ సంబంధ ఆస్తులు కాపీరైట్లు ఉంటాయని వివిధ మేధసంపత్తి హక్కుల రకాలలో పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడ్‌మార్కులు, ఇండస్ట్రియల్ డిజైన్లు, భౌగోళిక సూచికలు ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ లేఅవుట్ డిజైన్‌లు, మొక్కల వర్గాల పరిరక్షణ, రైతుల హక్కులు, అలాగే వాణిజ్య రహస్యాల పరిరక్షణ ప్రధానమైనవని వివరించారు. దేఎటెంట్ యొక్క లక్షణాలను వివరిస్తు పేటెంట్ హక్కులు దరఖాస్తు చేసిన తేదీ నుండి 20 సంవత్సరాల పాటు ప్రభుత్వంవారీగా పేటెంట్ హొల్డర్‌కి




ప్రత్యేక హక్కులను అందిస్తాయని చెప్పారు. డిజైన్ అంటే వస్తువుకు సంబంధించిన ఆకారం, ఆకృతి, నమూనా లేదా అలంకరణ అన్నారు. ట్రేడ్‌మార్క్ హక్కులు పది సంవత్సరాలపాటు మంజూరుచేయబడతాయని మరియు వినియోగం కొనసాగినంత కాలంపు నరుద్ధరించవచ్చునన్నారు. ఒకే ఉత్పత్తికి అనేక రకాల మేధసంపత్తి హక్కులను పొందవచ్చునని ప్రభుత్వ రంగంలో పేటెంట్లు %డ% డిజైన్‌ల ఎగ్జామినర్, ట్రేడ్‌మార్క్ %డ% జియోగ్రాఫికల్ ఇండికేషన్ ఎగ్జామినర్, కాపీరైట్ ఎగ్జామినర్, ప్రైవేట్ రంగంలో పేటెంట్ ఏజెంట్, ట్రేడ్‌మార్క్ ఏజెంట్ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని సమగ్రంగా సంక్షిప్తంగా వివరించారు. ముగింపు సమావేశంలో విద్యార్థుల అభిప్రాయాలపై డాక్టర్. డి. శ్రీనివాస్ డాక్టర్. వి. జలంధర్ లు నివేదికను సమర్పించారు. ఈ వర్క్‌షాప్‌లో తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ, పీజీ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ జీవిత స్ఫూర్తిని ప్రతిబింబించిన చిత్రలేఖనం

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 6 (ప్రజా జ్యోతి):** సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ మార్గదర్శకత్వంలో తెలంగాణవిశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె అపర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విద్యార్థులతో పాటు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, తెలంగాణ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, తెలంగాణ గిరిజన సంక్షేమ కాలేజీల నుండి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లుఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులు సర్దార్ పటేల్ జీవిత స్ఫూర్తిని ప్రతిబింబించే అంశాలపై చిత్రలేఖనం చేసినారు. ప్రధానంగా ఉక్కు సంకల్పం, ఏ క భారత్,ఆత్మనిర్భర్ భారత్,ఏకీకృత భారతావాని శిల్పి,పటేల్ నుండి మోదీ వరకు భారత అభివృద్ధి,వైవిధ్యంలో ఐక్యత, భారతదేశ బలం, భారతదేశ సవాళ్లు,స్వదేశీ



విధానం,జాతీయ ఐక్యతకు యువ నాయకత్వం అనే అంశాలలో సృజనాత్మకమైన చిత్రలేఖనం చేసినారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎన్. స్వప్న, డా. బి. శ్రీవంతి, డా. అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్ వివిధ విద్యాసంస్థల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## లింబాద్రిగుట్ట అర్చకులపై జర్నలిస్ట్ ల ఫిర్యాదు

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 6 :** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోదలింబాద్రి గుట్ట కు చెందిన అర్చకులు విధి నిర్వహణ జర్నలిస్ట్ ను పరుస పదజాలం తో, వృత్తిని నిందిస్తూ ధూషిస్తిన్నారని, ఈ ఘటనలకు కారణమైన అర్చకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భీమ్ గల్ ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారిపై భక్తి తాము చేస్తున్నది కూడా దేవుని సేవానేనని, ఆకాణరంగా అర్చకులు వ్యక్తిగతంగా, వృత్తి పరంగా దూషణ చేయడం శోచనీయమన్నారు. భక్తుల సాక్షిగా స్వామి క్యూ వద్ద పరుస పదజాలంతో అవమానపరిచరని వారు పేర్కొంటూ ఎస్సై సందీప్ కు ఫిర్యాదు చేశారు. గుట్టపై గల క్యూ వద్దనే కాకుండా అన్నదానం వద్ద కూడా కొందరు సేవ చేసే వారు కూడా ఇష్టరీతిన మాట్లాడుతూ అవమానపరుస్తున్నారని, రథోత్సవ సమయంలో కూడా అర్చకులు భక్తులపై చేయి చేసుకుకొన్నారని అన్నారు.

## నాటు సారా దొరికిన ఏడుగురిని తాసిల్దార్ ముందు బైండోవర్

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 6 (ప్రజా జ్యోతి):** నాటు సారు దొరికిన ఏడుగురిని గురువారం తహసిల్దార్ ముందు ఎక్సైజ్ పోలీసులుబైండోవర్ చేశారు. సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తుల దగ్గర నాటు సారా దొరకడంతో ఎక్సైజ్ పోలీసులు తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు ముందు హాజరు పరచగా, సంవత్సరం లోపల మళ్లీ నాటు సార దొరికిన జైలుకు పంపడం, జరిమాన విధించడం జరుగుతుందని వారిని హెచ్చరించారు





# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఇందల్వాయి విద్యార్థిని ఎంపిక

**ఇందల్వాయి, నవంబర్ 06,( ప్రజా జ్యోతి న్యూస్ ):** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో. జడ్పీహెచ్ఎస్. పాఠశాల కు చెందిన వి. కుసుమ పదవ తరగతి విద్యార్థిని ఎస్.జి. ఎఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 7 నుండి 9 వరకు ఖమ్మం జిల్లాలో కొత్తగూడెంలో జరగనున్నట్లు ఆ పోటీలకు నిజామాబాద్ జిల్లా జట్టు తరఫున పాల్గొననున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన కుసుమ ను వ్యాయామ ఉపాధ్యాయుడు భూపతి రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కోట్లలో ఆదాయం.. వసతులు శూన్యం

నింబాచల క్షేత్రం ప్రతి యేటా జరిగే బ్రహ్మోత్సవాల్లో దుర్గంధభరితంగా మారుతుంది. భక్తులకు కనీస సౌకర్యాలు లేక పోవడంతో భక్తులు ఆరు బయటనే మల విసర్జన చేస్తున్నారు. దాంతో ఎటు చూసినా మల విసర్జన చేసిన దుర్గంధం దర్శనం ఇస్తోంది. క్షేత్రం అంత దుర్గంద వాసన వేస్తోంది. పురాతన క్షేత్రంపై ఏండ్ల సంధి ఉత్సవాలు నిర్వహిస్తున్న అర్చకులు కోట్లలో వస్తున్నా ఆదాయం వెనుకేసుకుంటున్నారు తప్పా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన లేదనే విమర్శలు వస్తున్నాయి.

**దాతలు ఉన్నా సహకరించడం లేదు**

క్షేత్రం పై అవకాశం ఇస్తే కోట్లలో అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు వస్తారు. దాతల సహకారం తో క్షేత్రం పై వాష్ రూంలు, బట్టలు మార్చుకునే గదులు, షెడ్ లు నిర్మించేందుకు ఎంతో మంది దాతలు సిద్ధం ఉన్నారు. కాని అభివృద్ధి చేసేందుకు దాతలకు అర్చకులు అవకాశం ఇవ్వకుండా కేవలం నగదు రూపం లో ఇవ్వాలనే అర్చకులు నిబంధనలు పెట్టి దోచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**కట్టినవి పనికిరాకుండా చేశారు,**

లక్షలు వెచ్చించి భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు గదులు నిర్మించారు దాతలు. కాని అర్చకులు వాటిని ప్రణాళిక ప్రకారం ఎవరికీ ఉపయోగం లేకుండా చేసారనే వాదనలు ఉన్నాయి. నిర్మించిన గదులు భక్తులకు ఉపయోగం కాక పోవడం తో కొత్త వాటిని నిర్మించాలని అనుకున్న దాతలు సైతం వెనుకడుగు వేస్తున్నారు. ఇప్పటికైనా దాతలు నిర్మించిన వాటిని భక్తులకు అందుబాటులో కి తేవాలని దాతలు, ప్రజలు కోరుతున్నారు.